
2లో

## మార్కాపురం అటవీ ప్రాంతంలో సెల్ టవర్ ల ఏర్పాటు..!

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 04 బుధవారం సంపుటి : 28 సంచిక : 284

# భూ ఆక్రమణలపై ఉక్కు పాదం

## - రెవిన్యూ అధికారులతో కలెక్టర్




(అగ్ని ప్రతినిధి, ఒంగోలు) భూ కబ్జాలు, ఆక్రమణల పై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా లోని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. రెవెన్యూ, హైకోర్టు కేసులు, "మీకోసం" అర్జీల పరిష్కారంపై మంగళవారం ఆమె కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి సబ్ కలెక్టర్, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ కు సంబంధించి గ్రీవెన్స్, పత్రికా కథనాలతో పాటు సుమోటోగా ఆయా అంశాలను చేపట్టి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్ భూముల కబ్జా, ఆక్రమణలకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. ఆ భూముల స్వభావాన్ని బట్టి బాధ్యులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాటిని కాపాడాలన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టుకోరాదని, ఆ సమస్యలకు సహేతుకమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కుటుంబ సమస్యలను భూ కబ్జాలుగా చూపి రెవెన్యూ సమస్యలుగా పేర్కొన వద్దన్నారు. ఈ నెలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధపడుతున్నందున ఇప్పటికే నిర్వహించిన గ్రామ సభలలో వచ్చిన అర్జీలను ఆన్లైన్ చేసి సత్వరమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సు గైర్హాజరైన వెలిగండ్ల, పుల్లలచెరువు మండల సర్వేయర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు ను ఆదేశించారు. అసైన్డ్ భూములు కబ్జాకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వాస్తవంగా ఈ భూములు పొందినవారే అనుభవంలో ఉన్నారో లేదో పరిశీలించాలని ఆమె అన్నారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, పునఃసమీక్ష, తదితర పిటిషన్లను సకాలంలో దాఖలు చేయాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని చెప్పారు. రేషన్ కార్డులు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో అదనపు దుకాణాలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు కూడా తక్షణమే 2లో

## త్రిపురాంతకేశ్వరుని సేవలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల దంపతులు





అగ్ని న్యూస్,త్రిపురాంతకం (డిసెంబర్ 03): ప్రముఖ శైవ క్షేత్రం త్రిపురాంతకం లోని త్రిపురాంతకేశ్వరుని,శ్రీమత్ బాల త్రిపుర సుందరి దేవి ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దంపతులను స్వాగతించి, పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయం లో కందుల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చిన మస్తాదేవి వద్ద పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ వేద ఆశీస్సులు అందచేసి,తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందచేశారు.

## మనవరాలు వివాహానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన డాక్టర్ మన్నే


2లో

## మార్కాపురం అటవీ ప్రాంతంలో సెల్ టవర్ ల ఏర్పాటు..!

మొదటి పేజీ తరువాయి

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ యాక్ట్ ననుసరించి సెల్ టవర్స్ ఏర్పాటుపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో డి.ఎల్.సి మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో సెల్ టవర్స్ ఆవశ్యకతపై సంబంధింత అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించి 4 సెల్ టవర్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్కాపురం డివిజన్ డి.ఎఫ్.ఓ సందీప్ కృపాకర్, శ్రీ శైలం ఐటిడిఎ పిఓ వెంకట శివ ప్రసాద్, జిల్లా ట్రైబల్‌వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, బిఎస్ఎన్ఎల్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలపై ఉక్కు పాదం

మొదటి పేజీ తరువాయి

పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు.సంయుక్త తనిఖీల తో పురోగతి జిల్లాలో నుంచి వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఏ.ఐ) అధికారులకుకలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. నేషనల్ హైవే 565 , 216, 544(2) 2 (2), 167(2), 765, 340(2) లకు సంబంధించిన నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఆయా మండలాల తహశీల్దార్లతోనా ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తో కలిసి ఆమె సమీక్షించారు. నిర్మాణ పనులలో నాణ్యత అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ఆయా రోడ్ల నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారు ఇప్పటికే నష్టపరిహారం పొందినప్పటికీ ఖాళీ చేయకుండా ఆటంకాలు ఏమైనా కల్పిస్తుంటే ఎన్.హెచ్.ఏ.ఐ., రెవెన్యూ అధికారులు సంయుక్త తనిఖీలు చేపట్టి రోడ్ల నిర్మాణ పనులలో పురోగతి సాధించాలి అని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్.డి.ఓ. లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వర కుమార్, సర్వే సంచాలకులు గౌస్ బాషా, ఒంగోలు, ఎస్.ఎన్.పాడు, కొండపి నియోజకవర్గ మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## మనవరాలు వివాహానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన డాక్టర్ మన్నే

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 03): తన మనవరాలు వివాహానికి హాజరుకావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని డాక్టర్ మన్నే రవీంద్ర ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయనకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. కుటుంబ సమేతంగా వివాహానికి హాజరై ఆశీస్సులు అందజేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి తప్పనిసరిగా వివాహానికి హాజరవుతానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా డాక్టర్ మన్నే రవీంద్ర తెలియజేశారు.


పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం




## శ్రీ రంగంపట్నం రంగనాథ స్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల దంపతులు

అగ్ని న్యూస్, పొదిలి (డిసెంబర్ 03): కంభం మాజీ ఎమ్మెల్యే, వై ఎస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ధర్మపత్ని నారాయణమ్మ లు తమిళనాడు లోని ప్రఖ్యాత శ్రీరంగం లోని రంగనాథస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల వెంట,మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణ రెడ్డి ధర్మపత్ని పద్మ లు కూడా రంగనాథ స్వామి క్షేత్రాన్ని సందర్శించారు. వీరు శ్రీరంగపట్నం లో రంగనాథ స్వామి ని దర్శించుకొని, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 03): ముస్లిం యూత్ సొసైటీ కార్యాలయంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించి అనంతరం వికలాంగుల హక్కుల పోరాట జిల్లా నాయకులు గుమ్మా రాజయ్యను ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ అంటవైకల్యం అనేది శారీరకంగా వీరికి ఉన్న మానసికంగా కాదు అని వీరు తెలుచుకుంటే ఏ పనైనా సాధిస్తారు అని అన్నారు.అలాగే వీరికి స్వచ్ఛంద సంస్థల వారు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని అప్పుడే వీరిలో ఆత్మవిశ్వాసం తో పాటు ధైర్యంగా ఉంటారని అలాగే మా వంతు ముస్లిం యూత్ సొసైటీ ద్వారా అంగ వైకల్య వికలాంగుల తరపున ఎటువంటి సాయం చేయడానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మౌలానా హిదయతుల్లా మాట్లాడుతూ ముస్లిం యూత్ సొసైటీ సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషకరమైన విషయమని వాటిలో ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. అలాగే రంజాన్ నెలలో ముస్లిం నిరుపేదలకు రంజాన్ తోఫా తో పాటుగా చాలా మందికి సహాయ సహకారాలు అందించారనీ కొనియాడారు. అంతర్జాతీయవికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. అంగవైకల్యంగా ఉన్నవారికి వారిలో ధైర్యాన్ని నింపుతూ వారికి నిత్యవసర సరుకులు అందిస్తున్న ముస్లిం యూత్ సొసైటీ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో షేక్ సత్తార్, షేక్ ఖాసిం, షేక్ చోటు, షేక్ బాషా, షేక్ నాజ్ భాష షేక్ హుస్సేన్, షేక్ హుస్సేన్, షేక్ ఖాసిం సాహెబ్,వికలాంగ పోరాట సమితి నాయకులు పాలఅంకయ్య, చిన్నయ్య , కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదాం




## - విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 03): జీవితాలను చిద్రం చేస్తున్న ఎయిడ్స్ వ్యాది మహమ్మారిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, వైద్యుల సలహాలతో ఆరోగ్యాలను పదిల పరచుకునేందుకు అప్రమత్తం కావాలని విజయ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సులో ఆయన పాల్గోన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ఐసిటిసి, ఎయిడ్స్ పై తగు జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపరిండెంట్ యాదిత్య దేవర ముఖ్యఅతిధిగా పాల్గోని ప్రసంగించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు హెచ్ఐవి పై అవగాహన కలిగి ఉండి ఆత్మ స్థైర్యం తో జీవించాలని, పరిస్థితుల ప్రభావంతో హెచ్ ఐ వి వ్యాది సోకిన వారు తమ బిడ్డలకు ఆ వ్యాది  రాకుండ వైద్యుల సలహాలతో తగు వైద్యం పొందాలని అన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు మాట్లాడుతు ఎయిడ్స్ వ్యాపించే మార్గాలు. హెచ్ ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రపంచాన్ని వణికించిన ఏయిడ్స్ పై 2017 చట్టంగురించి తెలిసి ,ఉచిత సలహాల కోసం 1097 కుఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో వైధ్యలు సిబ్బందితో పాటు , స్వచ్చంధ సంస్థ ప్రతినిధి తిరుమలయ్య,లింక్ వర్కర్ మహ్మద్ ఖాజా,క్షయవ్యాది సూపర్ వైజర్ సౌమ్య, ఐసిటిసి ల్యాబ్ టెక్నిషియన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ మారిన బోర్డులో పేరు మారలేదు..!

# సమయం లేదా మిత్రమా..?




అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 03): నగర పంచాయతీ పరిధిలో ఆగస్టు 24వ తేదీన నూతన కమిషనర్ గా వెంకట దాసు బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కూడా కమిషనర్ ఛాంబర్ లోని రోడ్డుపై ఇంతవరకు నూతన కమిషనర్ పేరు వేయలేదు. అధికారులకు పేరు మార్చడానికి కూడా తీరిక లేదని ప్రజలు వాపోతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 03): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల విద్యాశాఖ కార్యాలయం లో వికలాంగుల దినోత్సవ వేడుకలు విద్యాశాఖ అధికారి 2 అచ్యుత సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, తహసీల్దార్ యూ విజయభాస్కర్, ఎంపీడీఓ చక్రపాణి విచ్చేసారు. ఈ సందర్బంగా తహసీల్దార్ యూ విజయ భాస్కర్ మాట్లాడుతూ వికలాంగ గల విద్యార్థులకు ముందుగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు భోజన ఏర్పాటు చేసిన కశెట్టి జగన్ ను అభినందించారు.అనంతరం  మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం లేదా ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న జరుపుకుంటారు. వికలాంగుల అన్ని స్థాయిలలో అభివృద్ధిలో వారి హక్కులు శ్రేయస్సును ప్రోత్సహిస్తూ, అన్ని సాంస్కృతిక, సామాజిక, రాజకీయ అంశాలలో వికలాంగుల బాధలపై అవగాహన పెంచడం దీని లక్ష్యం అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన పెంచడం ద్వారా మరింత ప్రాప్యత, స్థిరమైన ప్రపంచాన్ని సృష్టించవచ్చని అన్నారు. ఈ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, కొత్త అవకాశాలను రూపొందించడంలో చురుకుగా సహకరించగల వైకల్యాలున్న వ్యక్తులకు మద్దతు ఇద్దాం అని అన్నారు. నంతరం కశ్శెట్టి జగన్ మాట్లాడుతూ వైకల్యం, ఆరోగ్యకరమైన జీవనం వికలాంగులు ఆరోగ్యంగాఉండటానికి, సమాజంలో నిమగ్నమై ఉండటానికి సరైన ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత అవసరం. వైకల్యం అంటే మనిషి ఆరోగ్యంగా ఉండలేదని కాదు. ఆరోగ్యంగా ఉండడం అంటే మంచి నిర్ణయాలు తీసుకోవడం అనారోగ్యాన్ని నివారించడం.వైకల్యంతో సంబంధం ఉన్న ఆరోగ్య సమస్యలు వైకల్యాలున్న వ్యక్తులకు చికిత్స చేయవచ్చని తెలుసుకోవడం కూడా ఇది సూచిస్తుంది. నొప్పి, నిరాశ, కొన్ని అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ద్వితీయ పరిస్థితులని, వైకల్యాలున్న వ్యక్తులు ఆరోగ్యంగా ఉండటానికి వైకల్యం ఉన్న వ్యక్తిగా కాకుండా మొత్తం వ్యక్తిగా వారి అవసరాలను తీర్చే ఆరోగ్య సంరక్షణ అవసరమని తెలిపారు. చాలా మంది ప్రజలు, వారికి బలహీనతలు ఉన్నా లేదా లేకపోయినా, వారు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి తెలుసుకుని, వాటిని అలవర్చుకుంటే మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో హిందూ స్కూల్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్,ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య, ప్రవీణ్, ఉపాధ్యాయులు అనంతలక్ష్మీ, వనిత జ్యోతి, కృష్ణ వేణి, వాసవి క్లబ్ సభ్యులు కొప్పరపు రత్తమ్మ, నెహ్రు యూత్ అధ్యక్షులు పుల్లయ్య పాల్గొన్నారు.



# వైకల్యాలను ఓటమిగా అంగీకరించ వద్దు

## - ఎంఈఓ

అగ్ని న్యూస్,కంభం(డిసెంబర్ 03): వైకల్యాలను ఓటమిగా అంగీకరించ వద్ధని, లోపాలను శాపాలుగా భావించ వద్దని ఎంఈఓ లు బి.మాల్యాద్రి ,టి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్నప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగులైన చిన్నారులతో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ లు మాల్యాద్రి, శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయులు బి.వి.రామకృష్ణ , ప్రత్యేక ఉపాధ్యాయులు నూర్జహాన్, క్రాంతి కుమార్ తదితర వక్తలు మాట్లాడుతూ సమగ్ర, సుస్థిర భవిత కోసం దివ్యాంగులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి, వ్యక్తిగత శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని అన్నారు. దివ్యాంగులలో సామాజిక చైతన్యం కల్పించి వారిని సమాజంలో భాగస్వామ్యం చేసేందుకు,సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించేందుకు, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకే  ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలిపారు.అనంతరం చిన్నారులకు బహుమతులను అందించి సంబరాలను జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు నూర్జహాన్, క్రాంతి కుమార్, ఐఈఆర్టీలు అరుణ్ కుమార్,ఈశ్వరి, ఉపాధ్యాయులు వరికుంట్ల. వెంకటేశ్వర్లు మస్తాన్ వలి, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## గజ్జలకొండ, బోడపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



### కంది, అలసంద, మిరప పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్3): మంగళవారం మండలంలోని గజ్జలకొండ, బోడపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కంది, అలసంద, పంటలలో మారుకా మచ్చల పురుగును గమనించి ఉధృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50 శాతం ఈ సి, 300 మి. లీ లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్50 మి లీ లేదా ఇండోగ్గాకార్బ్ 150 మి లీ ను వేప నూనె 300 మి లీ తో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం మిరప పంట లో కొమ్మ ఎండతెగులు గమనించడం జరిగిందనీ దాని నివారణకు హేక్సకో నజోలు 400 మీ. లీ ఎకరానికి లేదా కాప్టన్ 300 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని రైతులకు వివరించడం జరిగింది. తదుపరి గజ్జలకొండ, బోడపాడు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం రబీ సీజన్ యందు సాగు చేసిన మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు రైతులు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ, బోడపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది నవీన్ కుమార్, పావనేశ్వరి, రైతులు పాల్గొన్నారు.



## నేడు పలు కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 03): బుధవారం యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పలు కార్యక్రమాలలో పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి చిన్న ఓబుల రెడ్డి తెలిపారు. కార్యక్రమాల వివరాలు ఉదయము 9.00 గంటలకు యర్రగొండపాలెం మండలము నరసాయపాలెం గ్రామములో నిన్న మరణించిన మాజీ సర్పంచ్ గాయం వెంకట రెడ్డి కుటుంబానికి పరామర్శ, అనంతరం ఉదయము 10.30 గంటలకు యర్రగొండపాలెం పట్టణములో ఇటీవల రోడ్డు ప్రమాదములో మరణించిన మా మిత్రుడు నూర్ మహమ్మద్ కుటుంబ సభ్యలను పరామర్శిస్తారని తెలిపారు.అలాగే 11.00 గంటలకు యర్రగొండ పాలెం పట్టణములోని అంబేద్కర్ నగర్ లో వెంకి వాళ్ళ అమ్మ ఇటీవల మరణించారని వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని, 11.30 గంటలకు యర్రగొండపాలెం పట్టణములో ఇటీవల మరణించిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోట పెద్ద వెంకట రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు.కావున యర్రగొండపాలెం మండల ప్రజా ప్రతినిధులు నాయకులు , రాష్ట్ర స్థాయి పదవులు ఉన్నవారు జిల్లా స్థాయి పదవులు ఉన్నవారు వివిధ విభాగాల సభ్యులు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొనాలని ఆయన కోరారు.



## విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను ప్రోత్సహించాలి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్3):స్థానిక జడ్ పి ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని హెచ్ యం పిచ్చిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యం ఈ ఓ లు ఆంజనేయులు,మల్లు నాయక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యం ఈ ఓ 1 మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు.భవిత కేంద్రంలో జరిగే సేవలను విద్యార్థులు/తల్లిదండ్రులు అందుకోవాలని కోరారు. వారికి అందించే వివిధ రకాల సేవలైనదివ్యంగుల పెన్షన్, రవాణా బత్యం, రక్షణ భత్యం, తల్లికి వందనం,దివ్యంగా పరికరాలు లాంటి సౌకర్యాలు వివరించారు.మరో యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ వీరిని మిగిలిన వారు ప్రేమతో చూస్తూ సహాయ సహకారాలు అందించాలన్నారు.తదుపరి అతిదులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వివిధ క్రీడల్లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.దివ్యంగ విద్యార్థులకు వారి తల్లితండ్రులకు భోజనాలు ఏర్పాటు చేసిన చిమట బ్రహ్మయ్య ను , దివ్యాంగ బాధ్యులు గుమ్మా రాజయ్య, చిన్నయ్య లను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు బోధించే ఉపాధ్యాయులు సాధిక్,చెన్నకేశవ సురేష్, డా. అంకరావు,ఎస్ ఎం సి చైర్మన్ ఖలీల్, మరియ బాబు ఉపాధ్యాయులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతివవంతుల దినోత్సవం వేడుకలు




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్3):స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించి ప్రతి ఒక్కరు విభిన్న ప్రతిభావంతులలోని ప్రతిభను గుర్తించి వారి ఉన్నతికి చేరుకునేలా కృషి చేయాలని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి రామదాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విభిన్న ప్రతిభావంతుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మరో ముఖ్యఅతిథి మండల విద్యాశాఖ అదికారి కే శర్వాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల శక్తిని గుర్తించి తల్లిదండ్రులు సరైన శ్రద్ధ వహించడం వలన వారి ఉన్నతికి చేరుకునేలా చేయగలరని అభిలషించారు.ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని వివిధ రకాలైన ప్రోత్సాహకాలను అందిస్తుందని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేయుచున్న విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు వి.ఆంజనేయులు,సి.హెచ్.రజనీకుమార్, ఈ.రామాంజనేయ రెడ్డి, శివ శంకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎవరికీ తీసిపోరని వారు ఉన్నత శిఖరాలను చేరుకోవడం వెనక వారి యొక్క శ్రద్ధ ఉన్నతికి తోడ్పాటును అందించినటువంటి తల్లిదండ్రుల కృషి తదితర విషయాలని అలాగే వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది.పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకట్రామిరెడ్డి భవిత కేంద్రం ఐ ఈ ఆర్టీ డి. శ్రీనివాసులు లక్ష్మీదేవి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలను ఉపయోగించుకోవాలని ప్రతిరోజు తమ పిల్లల్ని పాఠశాలకు తీసుకొని రావాలని సూచించారు.ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులైన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను..సన్మానించడం జరిగింది. వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం జరిగింది.విద్యార్థులకు.. తల్లిదండ్రులకి పండ్లు.. మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గానుగ పెంట, పోతలపాడులో పొలంపిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 03): మండలం లోని గానుగపెంట, పోతలపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మిరప, కంది పంటను పరిశీలించి,రైతులకు మిరప పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు రాబోవు వర్షాలకు ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరప పంట గురించి తెలియజేస్తూ మిరప పంటలో కుచ్చు ముడత నివారణకు కాంప్లెక్స్ ఎరువుల రూపంలో భాస్వరం ఎక్కువగా వేయడం వల్ల ఇతర సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా చేస్తుందని, అందువలన కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పారకుండా ఈ కుచ్చుముడత వస్తుందని, ఇది దోమ లేదా నల్లి వలన వచ్చే ముడత కాదని, రైతులు ఈ ముడత దోమ వలన వచ్చిందని విపరీతంగా దోమకు సంబంధించిన మందులు వాడుతున్నారు. కాని ఆ ముడత తగ్గదని. దీని నివారణకు కాల్షియం నైట్రేట్ 1 కేజీ, మెగ్నీషియం సల్ఫేట్ 1 కేజీ మరియు బోరాన్ 0.5 కేజీ ఎకరానికి చొప్పున కలిపి స్ప్రే చేయాలని, ఇలా రెండు నుంచి మూడు సార్లు 5 రోజుల వ్యవధిలో స్ప్రే చేయాలని తెలిపారు. అలానే మిరపలో పూత పిందె రాలకుండా ఉండాలంటే 13-0-45 2 కేజీలు ఒక ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలని తెలియజేశారు.ఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడు రోజులుగా మబ్బు వాతావరణం వలన కంది, మినుము పంటల్లో పురుగు ఉద్ధృతి పెరిగిందని వర్షం వెళ్లిన వెంటనే నివారణ చర్యలు చేపట్టవలనని తెలియజేశారు.పశు వైద్య అధికారిని ఎం. సౌజన్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పశుపోషకులకు ఒక సువర్ణవకాశం కల్పించారని, ఉపాధి హామీ నిధులతో బహువార్షిక పశుగ్రాసాల సాగు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 5 ఎకరాల భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ సన్న, చిన్నకారు రైతులందరూ ఈ పథకానికి అర్హులని, కావలసిన రైతులందరూ సంబంధిత పత్రాలతో రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది,ముని కాశయ్య, మనోజ్, శ్వేత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 03):సుబ్రహ్మణ్య షష్టి పర్వదినం పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నెహ్రూ బజార్ లోని శ్రీ చంద్రమౌళీశ్వర దేవాలయం నందు వెలిసిన సుబ్రహ్మణ్య స్వామి కి మందిరం కల్యాణ మండపం లో వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు.ఉభయ దారులు గా పోస్టల్ డిపార్ట్మెంట్ విశ్రాంత అధికారి శ్రీనాథ్, ఆయన సతీమణి యర్రగొండపాలెం సీడీపీఓ పద్మ దంపతులు,వారి కుమారుడు,కోడలు ఉభయ దారులు గా కళ్యాణం కమనీయం గా నిర్వహించారు. అర్చకులు మైలటూరు రవి, రంగా వేద మంత్రాలతో కళ్యాణోత్సవం నిర్వహించినారు. సుమారు 500 మంది భక్తులు పాల్గొని తిలకించారు.ఆ తదుపరి అన్నదానం నిర్వహించారు. మందిర ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గోపాలుని హరి హర రావు,కోశాధికారి పి ఎల్ ఎన్ వి నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగ గోపి,కమిటీ సభ్యులు మహిళా సభ్యులు యువజన సభ్యులు భక్తులు పాల్గొని కార్యక్రమము నిర్వహించినారు.



# గంజివారి పల్లె లో పొలం పిలుస్తోంది



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 03): మండలం లోని గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాల లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది,బొప్పాయి , మినుము , మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మినుము లో పొగాకు లద్దె పురుగు ఆశించి నది అని నివారణకు ఇమమేక్టిన్ బెంజోఎట్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొని నివారించవచ్చు అని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ బొప్పాయి పంటలో ఆకు మచ్చ తెగులు సోకి క్రింది ఆకులు పండు బారి రాలి పోతున్నాయని ,దీని నివారణకు ప్రొపికొనజోల్ (టిల్ట్ 400 మి.లీ ఎకరానికి లేదా టెబుకొనజోల్ (ఫాలిక్యూర్), 400 మి.లీ ఎకరానికి లేదా నాటి వో 140 మి.లీ ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలని. 5 రోజుల వ్యవధిలో ఈ మందులను మార్చి మార్చి వాడాలని రైతులకు సూచించారు. అలాగే మిరప పంటలో కుచ్చు ముడత ఎక్కువగా వస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువుల రూపంలో భాస్వరం ఎక్కువగా వేయడం వల్ల ఇతర సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా చేస్తుందని అందువలన కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పారకుండ ఈ కుచ్చు ముడత వస్తుందని, ఇది దోమ లేదా నల్లి వలన వచ్చే ముడత కాదని తెలిపారు. రైతులు ఈ ముడత దోమ వలన వచ్చిందని విపరీతంగా దోమకు సంబంధించిన మందులు వాడుతున్నారు కాని ఆ ముడత తగ్గదు. దీని నివారణకు కాల్షియం నైట్రేట్ 1 కేజీ, మెగ్నీషియం సల్ఫేట్ 1 కేజీ, బోరాన్ 0.5 కేజీ ఎకరానికి చొప్పున కలిపి స్ప్రే చేయాలని సూచించారు. ఇలా రెండు నుంచి మూడు సార్లు 5 రోజుల వ్యవధిలో స్ప్రే చేయాలి. భాస్వరం ఉండే ఎరువులు వేయకూడదు. అప్పుడు మాత్రమే ఈ కుచ్చు ముడతను నివారించుకోవచ్చు అని తెలిపారు.అలాగే మిరపకు ఇప్పుడు నుంచి నత్రజని పొటాష్ ఎరువులను మాత్రమే వేయాలని తెలిపారు. పూత పిందె రాలకుండా ఉండాలంటే 13-0-45 2 కేజీలు ఒక ఎకరానికి చొప్పున స్ప్రే చేయాలి. ఈ ముసురు వాతావరణంలో కాయ మచ్చ తెగులు సోకే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే క్లోరోథలోనిల్ (కవచ్) 250 గ్రాములు ఒక ఎకరానికి లేదా కాబ్రియోటాప్ 600 గ్రాములు ఒక ఎకరానికి లేదా ఏంట్రకాల్ 500 గ్రాములు ఎకరానికి చొప్పున స్ప్రే చేసి తెగులు నివారించుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కె..శేషా రెడ్డి,ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్. మాల్యాద్రి రెడ్డి ,డి. ధనేశ్వర నాయక్, ఆయా గ్రామ సిబ్బంది డి.మీరవాలి , యస్.శ్రీలక్ష్మి ,రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మల్లన్న దర్శన వేళల్లో మార్పులు



(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లన్న దర్శనాలలో పలు మార్పులు చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ మంగళవారం ప్రకటించారు. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల పుణ్యక్షేత్రంలోభ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రతి శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవు రోజుల్లో దేవస్థాన వైదిక కమిటీ నిర్ధారించిన మేరకు భక్తులందరికీ కేవలం స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వైదిక కమిటీ సూచించిన విశేష రోజుల్లో రూ.500 రుసుంతో కల్పించబడుతున్న శ్రీ స్వామివారి సర్వదర్శనం, రూ.5 వేల రుసుం తో నిర్వహిస్తున్న గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, రూ.1500 రుసుం తో నిర్వహిస్తున్న సామూహికార్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయటమైనదని తెలిపారు. ఆన్ లైన్ టికెట్లు అన్నింటిని కూడా నిలుపుదల చేయటమైనదని తెలిపారు. భక్తులందరూ ఈ మార్పును గమనించాలని ఆయన కోరారు.






# పచ్చదనం తో కళకళలాడే కొత్తపల్లి పాఠశాల







(అగ్ని ప్రతినిధి, పల్నాడు జిల్లా)జిల్లాలోని రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామం అది. ఊరు ఒక మోస్తరుగా ఉన్నా, అక్కడి ప్రాథమిక పాఠశాల చూస్తే ఎవరైనా నోరు వెళ్ళ పెట్టాల్సిందే.ఆర్గానిక్ కిచెన్ గార్డెన్ ను డెవలప్ చేసి మిడ్ డే మీల్స్ లో విద్యార్థులకు ఆకు కూరలు, మునక్కాయలు, బెండకాయలు, టమాటాలు, చిక్కుళ్ళు మొదలైన వివిధరకాల కూరగాయలను  వినిపిస్తున్నారు. ఒక ఉపాధ్యాయుని ఆలోచన ఆ పాఠశాల గతినే మార్చింది. ఎనుముల మల్లికార్జున, ఆ పాఠశాల లో ఎస్జీటీ ఉపాధ్యాయులు.ఆయన ఆలోచన,ఆయన సంకల్పం, ఆయన దీక్ష వెరసి, ఆ పాఠశాల విద్యాకుసుమాలతో పాటు పచ్చని కాయకూరల నందనవనం అయ్యింది. గ్రామస్తులు సహకారంతో స్కూల్ ఆవరణ నందు వివిధ రకాల మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం జరుగుతుంది. ఎకో క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి మొక్కల బాధ్యతను సంరక్షణ చేయించటం జరుగుతుంది అని ఉపాధ్యాయులు మల్లికార్జున చెప్పారు. తోట పనిలో వికసించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి చేత ప్రశంశా పత్రాలు పంపిణీ చేయించామని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామంలో ర్యాలీలు  నిర్వహించడం ద్వారా ప్రజలకు పచ్చదనం పరిశుభ్రత ప్రాధాన్యత తెలియజెప్పారు. మండలం లోని వివిధ స్కూల్స్ లోని ఉపాధ్యాయులు, మా స్కూల్ ను సందర్శించి ప్రశంసించడం జరిగిందని, ఎంఈఓ, గ్రామ పెద్దలు మండలం లోని ఉపాధ్యాయులు, ప్రైవేట్ స్కూల్ యాజవాన్యం, మా పాఠశాల తోటను చూసి అభినందించడం జరిగిందని మల్లికార్జున అగ్ని ప్రతినిధి కి తెలిపారు. పాఠశాల తోటి ఉపాధ్యాయులు బ్రహ్మ రెడ్డి సహకారం ఈ విజయంలో కీలక పాత్ర అని మల్లికార్జున చెప్పారు.






ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)